www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 23 జనవరి 2023 5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## అమలాపురంలో బిఎన్ఐ ఎక్స్‌పో ప్రారంభం

మాట్లాడుతున్న శ్రీకర్

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమలో మొదటి సారిగా బిఎన్ఐ సంస్థ ఆధ్వర్యంలో అమలాపురం గడియారం స్తంభం సెంటర్‌లో ఉన్న గంగరాజు పిక్చర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో బిఎన్ఐ ఎక్స్‌పోను ఆదివారం ప్రారంభించారు. బిఎన్ఐ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.శ్రీకర్ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో 60 వరకూ స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. లైఫ్ స్టైల్, జ్యూవెయలరీ, గార్మెంట్స్, రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్స్, మరెన్నో స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఎక్స్‌పో ఈ నెల 24 వరకు ఉంటుందన్నారు.

# రైల్వేలైన్ సాధనకు దశలవారీ ఉద్యమం

ప్రజాశక్తి - అమలాపురం

కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ సాధనకు దశలవారీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. రైల్వే లైన్ల పనులు నిలిపివేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం బట్టువల్లిలోని రైల్వేలైన్ శంకుస్థాపన శిలాఫలకం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. నాయకులు బొంతు రమణ, కారెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రైల్వే లైన్ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయకుండా ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వం పనులను నిలిపేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పనులను చేపట్టాలన్నారు. లేకుంటే ఉద్యమాన్ని దశలవారీగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైల్వే లైన్ సాధన కోసం జరిగే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ ఐక్యంగా కలిసి రైల్వే సాధన కోసం జరిగే ఉద్యమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తొలుత వారు శిలాఫలకం వద్ద నిరసన తెలిపారు. ఈ సమావేశంలో రేవు తిరుపతిరావు, జి.శ్రీనివాస్, బి.సాయి, బివిఎస్.మూర్తి, ఎం.నాగేశ్వరరావు, డి.బి.లోక్, బి.బాలరాజు, జంగా బాబూరావు, పి.వసంత కుమార్, ఎం.నరసింహమూర్తి, ఐ.రఘుబాబు, ఎంఎకె.భీమారావు, ఎ.బాబూరావు, కె.బాబులు, పి.మోహన్‌బాబు, ఎ.రవి, ఐ.సుభాషిణి, డి.శాంతికుమార్, డాక్టర్ కోట హనుమంతరావు, జై భీమ్ చంద్ర, ఎం.శ్రీనివాస్, పి.అశోక్, పి.వెంకట్, పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న అఖిలపక్షం నాయకులు

అమలాపురంలో పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు

## ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష

### జిల్లా వ్యాప్తంగా 7,807 మంది హాజరు

ప్రజాశక్తి - అమలాపురం, కాట్రేనికోన

పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల నియమానికి ఆదివారం నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్ష డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 18 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. 8,716 మంది అభ్యర్థులుకు గాను 7,807 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 89 శాతం హాజరు కాగా 11 శాతం 909 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించామని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని అమలాపురం డిఎస్‌పి మాధవరెడ్డి తెలిపారు.

**మహిళా కానిస్టేబుల్ మానవత్వం..**

మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో కానిస్టేబుల్ ఎంపికకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తుకు హాజరైన మహిళా కానిస్టేబుల్ గణిత మానవత్వం చాటుకుంది. కానిస్టేబుల్ ఎంపికకు జరుగుతున్న పరీక్షకు విజయనగరానికి చెందిన అభ్యర్థిని తన చిన్నారితో కలిసి హాజరయ్యారు. పరీక్ష హాల్లోకి చిన్నారిని తీసుకెళ్లే వీలులేకపోవడంతో ఆమె కుమార్తెను గణిత తీసుకుని లాలించింది. పరీక్ష పూర్తయ్యే వరకూ విధులు నిర్వహిస్తూనే చిన్నారి ఆలనాపాలనా చూసి మానవత్వం చాటుకుంది.

## ముగిసిన కోనసీమ చిత్రకళాపరిషత్ ప్రదర్శన



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ చిత్రకళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శన ఆదివారంతో ముగిసింది. కోనసీమ చిత్రకళాపరిషత్ 31 ,32, 33 వ వార్షికోత్సవ వేడుకలు అమలాపురం పట్టణం శ్రీ సత్యసాయి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ప్రముఖ చిత్రకారుల కుంచె నుంచి జాలువారిన వందలాది చిత్రాలు ఈ ప్రదర్శనలో చూపరులకు కనువిందు చేశాయి. ఈ ప్రదర్శనలో భారత దేశ నలుమూలల నుంచే కాకుండా ఇతర దేశాలకు చెందిన చిత్రకారుల చిత్రాలను ప్రదర్శించారు. 40 సంవత్సరాల నుండి ఈ కోనసీమ చిత్రకళాపరిషత్తు ప్రదర్శన నిర్వహిస్తున్నామని కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి కొరసాల సీతారామస్వామి తెలిపారు. ఈ చిత్ర కళా ప్రదర్శనకు అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 789 మంది చిత్రకారులు పోటీల్లో పాల్గొనగా 234 మంది విజేతలుగా గెలిచారు.. మొదటి బహుమతిగా భారత చిత్ర కళా రత్న అవార్డుతో రూ.10వేల నగదు పురస్కారానికి ముగ్గురు ఎంపిక అయ్యారు. ద్వితీయ స్థానానికి 16 మంది రూ.5వేల రూపాయలు చొప్పున నగదు బహుమతితో పాటు అవార్డులు పొందారు. హార్ట్ లెజెండ్‌గా 35 మంది అమరావతి చిత్రకళ రత్న నగదు అవార్డు గా 25 మంది గెలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ, కళా పరిషత్ గౌరవాధ్యక్షులు నిమ్మకాయల చిన రాజప్ప, ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, మాజీ కౌన్సిలర్లు ఒంటెద్దు నాయుడు, ఆశెట్టి అదిబాబు, నాయకులు రెడ్డి సత్యనారాయణ, సుధా గణపతి, లింగోలు పెద్ద కాపు, పరిషత్ అధ్యక్షులు కొర్లపాటి సీతా రామస్వామి, డ్రాయింగ్ ఉపాధ్యాయులు చిత్రకారులు పాల్గొన్నారు.

## 'ధనమ్మ మర్రి'కి యాత్రికుల పోటు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం.

కపిలేశ్వరపురం మండలం కేదార్లంక పంచాయతీ శివారు వీధివారి లంకలో ఉన్న ధనమ్మ మర్రికి ఆదివారం యాత్రికులు పోటెత్తారు. సెలవు దినం కావడంతో ధనమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి యాత్రికులు కుటుంబాలుగా తరలొచ్చారు. అక్కడే వంటా వార్పు చేసుకొని సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. అమలాపురం, అంబాజీపేట, రాజోలు, కొత్తపేట, రావులపాలెం, కపిలేశ్వరపురం, మండపేట, రామచంద్రాపురం తదితర ప్రాంతాల నుంచి యాత్రికులు తరలివచ్చారు.

## రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి

ప్రజాశక్తి - మామిడికుదురు

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి

ప్రాణాపాయ సమయంలో రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని ఎంపిపి అంబటి భూలక్ష్మి అన్నారు. పి.గన్నవరం మండలం వై.కొత్తపల్లిలో వేణి పౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సర్పంచ్ తోరం సత్యనారాయణతో కలిసి ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ పౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ, ఫణి కుమార్, మదుల, హరిత మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు తోలేటి బంగారు నాయుడు, ఎంపిటిసి సభ్యులు కె.సూర్యనారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ దుర్గరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్యమ్మ మరణం తీరని లోటు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలో తాండవపల్లికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు గుత్తాల వెంకాయమమ్మ మరణం తీరనలి లోటు అని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆమె ఇంటి వద్ద అనారోగ్యంతో మతి చెందారు. ఈ సందర్భంగా ఆమె మృతికి కారెం సంతాపం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వెంకాయమమ్మ మూడు దశాబ్దాలుగా సిపిఎం నాయకురాలుగా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలిగా పనిచేశారన్నారు. 1995లో కూలీ పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. పలు ఉద్యమాల్లో పాలుపంచుకున్నారన్నారు. తాండవపల్లి, చింతలపూడి గూడాల,రోళ్లపాలెం తదితర గ్రామాల్లో కూలీల ఉద్యమాలు నేపథ్యంలో అరెస్టు అయ్యారన్నారు. ఆమె మృతి పట్ల కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమాల వసంతకుమార్, అంబేద్కరిస్టు, సామాజిక కార్యకర్త పచ్చిమాల బాబ్జి, పోతుమూడి రవికుమార్, గోసంగి సంపత్‌రావు, గోసంగి ఆనందరావు తదితరులు సంతాపం తెలిపారు.

నూతన కమిటీతో సభ్యులు

## కర్షక, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

### సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - కాట్రేనికోన

కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలపై సిఐటియు నిరంతరం పోరాడు తుందని యూనియన్ జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ అన్నారు. కాట్రేనికోన సిఐటియు మండల మహాసభ విపర్తి మోహన్‌రావు అధ్యక్షతన కాట్రేనికోన మెయిన్ స్కూల్ వద్ద ఆదివారం జరిగింది. ఈ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిఐటియు జిల్లాలో అతిపెద్ద కార్మిక సంఘంగా ఉందన్నారు. అన్ని రంగాల్లోని కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై సిఐటియు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. స్కీమ్ వర్కర్లు, అసంఘటిత రంగంలో కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కరోనా సయమంలో అనేక చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయన్నారు. వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. కరోనా సందర్భంగా ప్రకటించిన రూ.20 లక్షల కోట్ల ప్యాకేజీ కార్పొరేట్, ప్రయివేటు సంస్థలకే ఉపయోగపడిందన్నారు. ప్రజలు కొనుగోలు శక్తి పెంచాల్సిన తరుణంలో భారాలు మోపుతున్నారన్నారు. సంక్రాంతి పండుగ రోజున స్కీమ్ వర్కర్లకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం దారుణమన్నారు. పండుగ పూట పిల్లలను పస్తులు పెట్టిన ఘనత జగన్ సర్కారుకే దక్కిందన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు మండల అధ్యక్షులుగా విప్పర్తి మోహన్‌రావు, కార్యదర్శిగా విత్తనాల రాంబాబు, కోశాధికారిగా గోడ దుర్గ, ఉపాధ్యక్షులుగా సాధనాల దుర్గ, మహేశ్వరి, అయితాబత్తుల శ్రీనివాసరావు, గంజా సత్తిబాబు, సహాయ కార్యదర్శిగా రుక్మిణి దేవి, ఎస్.కనకదుర్గ, ఎం.వెంకటలక్ష్మి, బొంతు పార్వతి, మహాలక్ష్మి, కొడమంచిలి శ్రీను, మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

## పివిఆర్ హైస్కూల్ వద్ద గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - రామచంద్రపురం

పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు

పివిఆర్ హైస్కూల్ వద్ద గ్రామస్తులు ఆదివారం ధర్నాకు దిగారు. 'మా స్కూల్ మాకు కావాలి' 'మా గ్రౌండ్ మాకు కావాలి' అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వైసిపి న్యాయవిభాగం నాయకులు మాగాపు అమ్మిరాజు మాట్లాడారు. 1953 నుంచి సేవలందించిన ఈ పాఠశాల 70 ఏళ్లుగా ద్రాక్షారామ పరిసర గ్రామాల విద్యార్థులకు విద్యాబుద్ధులు ప్రసాదించిందన్నారు. దీన్ని మూసివేయడం సరికాదన్నారు. ఈ పాఠశాలను ప్రభుత్వమే అభివృద్ధి చేసి కొనసాగించాలన్నారు. అనేకమంది పూర్వ విద్యార్థులు విరాళాలతో తిరిగి పాఠశాలను కొనసాగించేందుకు సైతం ముందుకు వస్తున్నారన్నారు. ఈ పాఠశాలకు పూర్వం తీసుకురావాలని కోరారు.. పైడా జమిందార్లతో పాటు రామచంద్రపురం రాజవంశీయులు, అదేవిధంగా నాలుగు గ్రామాల దాతలు కోట్ల రూపాయలు విలువ చేసే నాలుగు ఎకరాలు భూమిని విరాళంగా ఇచ్చారన్నారు. ప్రస్తుతం అవి వారి సొంత ఆస్తులుగా భావించి గ్రౌండ్‌కు తాళం వేయడం సరికాదన్నారు. దీనిపై నెలకొన్న అనుమానాలను పైడా సత్యప్రసాద్ నివృత్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే గ్రామస్తులంతా ఏకమై దీనిపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని హెచ్చరించారు. వాసంశెట్టి పెదబాబు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ద్రాక్షారామం యువకులకు ఈ ఆట స్థలం ఉపయోగపడుతుందన్నారు. దీన్ని మూసివేయడం తగదన్నారు. ఈ ధర్నాలో జడ్‌పిటిసి సభ్యులు డి.వెంకటేశ్వరరావు, సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, నాయకులు రాంబాబు, ఆళ్ల బుజ్జి, గంపల సోమరాజు, నవీన్, చోడిశెట్టి శివాజీ., నామాల వెంకన్న బాబు, ద్రాక్షారామం, వేలంపాలెం, తోటపేట, అన్నాయిపేట, జగన్నాయకులు పాలెం తదితర గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## వైద్యానికి ఆర్థిక సాయం

**అమలాపురం :** అనారోగ్యంతో బాధపడుతున్న అంబాజీపేటకు చెందిన వంకా గణేష్‌కు విశ్వరూప్ ఫాలోవర్స్ ఎన్ఆర్ఐ గ్రూప్, కోనసీమ దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందించారు. గణేష్ అమలాపురం ట్రినిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విశ్వరూప్ ఫాలోవర్స్ ఎన్ఆర్ఐ గ్రూప్ మోకా సువర్ణరాజు, నాగబేరి కృష్ణమూర్తి డాక్టర్ దివ్యాంగుల గౌరవాధ్యక్షులు, వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్ననాయుడు సహకారంతో ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అధ్యక్షుడు ఎన్.పరశురాముడు, బి.శ్రీనివాస్, ఎస్.విఘ్నేశ్వరరావు, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

## భావ విప్లవ దిశా నిర్దేశకుడు 'రావిపూడి'

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఆసియాలోనే భావ విప్లవ దిశా నిర్దేశకుడు రావిపూడి వెంకటాద్రి అని పలువురు నాయకులు అన్నారు. ఆదివారం పోలమ్మ చెరువుగట్టు బుద్ధుని విగ్రహం వద్ద రావిపూడి వెంకటాద్రి సంతాప సభ నిర్వహించారు. ప్రజ్ఞ సాహితీ వ్యవస్థాపక అధ్యక్షుడు పుల్లెపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశ్వజన కళామండలి అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. రావిపూడి తుది శ్వాస వరకూ ఆయన కలం ఆగలేదన్నారు. ఆయన రచనలు మానవ వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హేతువాద నాయకులు కెవివి.సత్యనారాయణ, కె.రాజశేఖర్, కెఎస్ఎన్.మూర్తి, జె.సత్యనారాయణ, ఎం వి.సూర్జం, ఎలమంచిలి బాలరాజు, విత్తనాల ప్రసాదరావు పాల్గొని రావిపూడికి ఘనంగా నివాళులర్పించారు.

## 'పాకలపాటి'కి ఎంఎల్ఎ పొన్నాడ పరామర్శ

ప్రజాశక్తి-కాట్రేనికోన

మాతృ వియోగంతో బాధపడుతున్న నడవపల్లి ఎంపిటిసి మాజీ సభ్యుడు పాకలపాటి సత్యమాంబిక వర్మ కుటుంబాన్ని ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి మండల అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, జడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్, నడింపల్లి సూరిబాబు, కాట్రేనికోన సర్పంచ్ గంటి సుధాకర్, ఎంపిటిసి సభ్యులు అక్కల శ్రీధర్, కుండలేశ్వరం సొసైటీ అధ్యక్షులు అక్కల శివరామకృష్ణ, స్థానిక సర్పంచ్ దొమ్మేటి పల్లవి, నాయకులు వెంకట్రావు, మోకా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి - కాట్రేనికొన

మండలంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని పలువురు అంటున్నారు. మండలంలో బొజ్జా వారిపేట, కాట్రేనికొన సచివాలయం నిర్మాణాలకు, బ్రహ్మ సమేద్యం సిసి రోడ్డు పనులకు, పలు అభివద్ధి పనుల పేర రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక తరలింపు జరుగుతుందని వారు ఆరోపిస్తున్నారు. కాట్రేనికోన శివారు సత్తెమ్మచెట్టు గ్రామం నుంచి అక్రమ ఇసుక తరలింపు జరుగుతుందన్నారు. దీనిపై 100కి ఫిర్యాదు చేయగా ఒక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాజకీయ నాయకులు ఒత్తిడి మేరకు దాన్ని కూడా వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## లోకేష్ యాత్రను అడ్డుకునేందుకు సర్కారు కుట్ర

ప్రజాశక్తి - కొత్తపేట

లోకేస్ పాదయాత్రను అడ్డుకునేందుకు సర్కారు కుట్ర పన్నుతుందని, అందులో భాగంగానే జిఒ 1ను తీసుకొచ్చిందని టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డి అనంతకుమారి అన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుంన్నారు. ఈ పాదయాత్రకు అనుమతి కోసం పలుమార్లు దరఖాస్తు చేసినా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అనుమతి ఇవ్వడం లేదని తెలిపారు. లోకేష్ పాదయాత్రకు విశేష ప్రజాధరణ లభిస్తుందనే విషయం తెలియడంతో ఆపేందుకు సర్కారు కుట్ర పన్నుతుందన్నారు.

## బాలునికి ఎరువుల డీలర్ల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

ఇటీవల సంక్రాంతి ఉత్సవాల్లో ప్రమాదవశాత్తు గాయపడి అమలాపురం సాయి సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యసాగర్ ను కొత్తపేట మండల ఎరవుల డీలర్ల సంఘం సభ్యులు ఆదివారం పరామర్శించారు.అనంతరం బాలుడుకి వైద్యం నిమిత్తం బాలుడు తల్లికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షుడు చీకట్ల ప్రసాద్ సభ్యులు వాసంశెట్టి శ్రీను, ఎస్ శ్రీను రామకష్ణ, తదితరులున్నారు.

నకిలీ డాక్టర్‌గా పట్టుబడ్డావ్ సరే.. కేసు వాదించడానికూడా నకిలీ న్యాయవాది దగ్గరకే వెళ్లాలా..! ఖర్మ కాకపోతే..?!!

## ర్యాంపు వద్ద మత్స్యకారుల నిరసన

### నదికి అడ్డంగా బాటవేయొద్దని డిమాండ్

ప్రజాశక్తి-రావులపాలెం

నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

ఇసుక ర్యాంపు కోసం గోదావరిలో నది ప్రవాహాన్ని అడ్డంగా గట్టు వేయడాన్ని నిరసిస్తూ మత్స్యకారులు ఆదివారం ర్యాంపు వద్ద నిరసన తెలిపారు. వశిష్ట నదిలో నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో గోదావరికి అటువైపున ఉన్న సిద్ధాంతం ర్యాంపు నిర్వాహకులు ప్రవాహాన్ని అడ్డుకుంటూ సిద్ధాంతం ఇసుక ర్యాంపు కోసం గోదావరి నదిలో బాట వేస్తున్నారు. విషయం తెలుసుకున్న మత్స్యకారులు భారీ సంఖ్యలో ర్యాంపు వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. పొడగట్లపల్లి, పల్లిపాలెం గ్రామాలకు చెందిన సుమారు అయిదు వేల మంది మత్యకారుల కుటుంబాలు వశిష్ట నదిపై ఆధారపడి చేపల వేట చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని వారు తలెఇపారు. సిద్ధాంతం ర్యాంపు వారు అక్రమంగా బాట వేస్తున్నారని దానిని వెంటనే నిలుపుదల చేయాలని నినదించారు. నదీ ప్రవాహాన్ని అడ్డుకోవడం నేరమని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ర్యాంపు నిర్వాహకులు ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. అడ్డుగా కట్ట వేయడం వల్ల చేపల సంచారం ఉండబోదని, చేపల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందని వారు తెలిపారు. వెంటనే ఈ పనులను ఆపాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రావులపాలెం సి.ఐ ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితి సమీక్షిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ అంశంపై స్పందించి తమకు న్యాయం చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై పెనుగొండ తహసిల్దార్‌కు వినతిపత్రం ఇచ్చినప్పటికీ ర్యాంపు నిర్వాహకులు పనులను నిలుపుదల చేయకపోవడంతో ఆందోళన బాట పట్టామని తెలిపారు. తమకు న్యాయం జరగకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి కొండలరావు, ధర్మాడిసత్యనారాయణ, కర్రి నాగరాజు అంగాడి సత్యనారాయణ, మల్లాడి శ్రీను, చందాడి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఆరాచక పాలన నడుస్తుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపి టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలు లోకేష్ పాదయాత్రకు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం ఇంత దారుణంగా పాలించిన దాఖలాలు రాష్ట్ర చరిత్రలో లేదన్నారు. కావాలనే లోకేష్ యాత్రకు ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తుందని ఆరోపించారు.

## మండల కన్వీనర్‌గా సుబ్బిరామ్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వైసిపి జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మండల కన్వీనర్‌గా పేరూరు ఎంపిటిసి సభ్యులు, న్యాయవాది చొల్లంగి సుబ్బిరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం అమలాపురం గ్రాండ్ పార్క్ హోటల్‌లో జరిగిన వైసిపి జిల్లా సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నాడ సతీష్‌కుమార్, రాష్ట్ర కన్వీనర్ పుట్టా ప్రతాప్‌రెడ్డి, ఎంఎల్ఎలు చిర్ల జగ్గిరెడ్డి, రాపాక వరప్రసాద్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ సమక్షంలో నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్‌నకు సుబ్బిరామ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అభయాంజనేయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉప్పూడిలో అభయాంజనేయ స్వామి అష్టమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమవరానికి చెందిన కాకులపాటి వీరరాఘవరావు, ఇంద్రాణి దంపతులు అన్నదానం నిర్వహించారు. తొలుత ఉత్సవమూర్తిని మేళతాళాలు మధ్య గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, జనసేన నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పితాని బాలకృష్ణ, సర్పంచ్ రంబాల రమేష్, నాయకులు జ్యోతుల నవీన్, బండారు ఏసు, రంబాల చిట్టిబాబు, నల్లా రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన నిధికి రూ.50 వేల విరాళం

**మామిడికుదురు :** అప్పనపల్లి శ్రీ బాలా బాలాజీ శాశ్వత అన్నదాన నిధికి అమలాపురం వాసులు లింగోలు మణిశంకర్, రమ్య దంపతులు ఆదివారం రూ.50 వేల విరాళం ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ ఎమ్‌కెటి.నాగవర ప్రసాద్ తెలిపారు. దాతలకు ధర్మకర్తల చైర్మన్ చిట్టూరి రామకృష్ణ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

హాకీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

## హాకీ జట్టుకు ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్ర స్థాయి శాప్ హాకీ లీగ్ పోటీలు ఆదివారం జిల్లా క్రీడాసాధికారిక సంస్థ కాకినాడలో నిర్వహించారు. కోచ్‌లు పి.బి. నాగేంద్ర కుమార్, బీ. దీపక్ ఆకాశ్, జిల్లా హాకీ సంఘం కార్యదర్శి వి. రవిరాజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా హాక్ టీమ్‌కు క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో సుమారు 40 మంది క్రీడాకారులు పాల్గొనగా, హాకీ జట్టుకు 14మందిని ఎంపిక చేశారు. చేశారు. వీరంతా జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ హాకీ ఆస్ట్రోట్రేటర్స్ గ్రౌండలో ఫిబ్రవరి 3, 4 తేదీలలో జరిగే పోటీల్లో పాల్గొంటారని కోచ్‌లు తెలిపారు.

జూడో పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

## ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి జూడో పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాష్ట్ర స్థాయి జూడో లీగ్ పోటీలు కాకినాడ జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ప్రాంగణంలో కన్వీనర్లు సిహెచ్ సామ్యూల్ రాజ్, పివి తేజ ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా టీవీ రమణ, శ్రీను, హనుమ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే జోడో లీగ్ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. పోటీల్లో భాగంగా బాలికల విభాగంలో సిహెచ్ మౌనిక, జీ ప్రవల్లిక, ఇ.హారిక, టి.జగదీశ్వరి, జె.నీలిమ, ఎ.సాయి నాగసురేఖ, ఇ.రుషిత, ఎం.రజిని బంగారు పతకాలు సాధించారన్నారు. బాలుర విభాగంలో కే వసంత్ కుమార్, ఏ అశోక్ కుమార్, టి.అరుణ్ కుమార్, జి.బాలాజీ, వి.గణేష్ కుమార్, పి.నందకుమార్, కె పార్థసారథి, ఎం.విష్ణు దత్త పతకాలు సాధించాలని కన్వీనర్లు సామ్యూల్ రాజు, పివి తేజ తెలిపారు.

లచ్చి పాలెం కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్

## లచ్చిపాలెంలో గడప గడపకూ...

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం లచ్చిపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యమంలో ఎంఎల్ఎ పొన్నడ సతీష్ కుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును వివరించారు. లచ్చిపాలెం కాలనీ మహిళలు మంచినీటి సమస్య తీర్చాలని, అనధికార మోటార్లు తొలగించాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. లచ్చిపాలెం కాలనీలో రూ.30 లక్షలతో ఓఎన్‌జిసి సిఎస్ఆర్. నిధులతో నిర్మించే వాటర్ ట్యాంక్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, మాజీ జడ్‌పిటిసి చైర్మన్ దున్న జనార్దన్ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుడుపూడి శివన్నారాయణ, లచ్చి పాలెం సర్పంచ్ అనిశెట్టి సీతారత్నం, అనిశెట్టి శ్రీనివాస్ రెడ్డి , దవులూరి శ్రీరామ్మూర్తి, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు టిల్లపూడి నాగేశ్వరరావు, పెట్ల సూర్యనారాయణరాజు, వైకాపా మండల అధ్యక్ష, కార్యదర్శులు కాద గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, ఇంజరం సర్పంచ్ శివరామ ప్రసాద్, ఉప్పంగల సర్పంచ్ శాఖ శంకరుడు, ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అచ్చంనాయుడు, రాజా సమక్షంలో పార్టీలో చేరిన నారాయణస్వామి, కృష్ణమూర్తి, శ్రీరామచంద్రమూర్తి

## టిడిపిలోకి సీనియర్ కౌన్సిలర్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

గతంలో రెండు సార్లు అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్‌గా గెలుపొందిన న్యాయవాది, ఎంఎన్ ట్రస్ట్ చైర్మన్ మూది నారాయణస్వామి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చంనాయుడు, వరుపుల రాజా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంతత్వ పాలన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం కావడంతో యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. నారాయణస్వామితోపాటు కోరాడ కృష్ణమోహన్, సామంతుల శ్రీరామచంద్ర మూర్తి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి అచ్చంనాయుడు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అవార్డును అందుకుంటున్న తురగ సూర్యారావు

## 'తురగ'కు మిలీనియం అవార్డు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రముఖ కళాకారులు, నటుడు, విశ్రాంత పోస్టు మాస్టర్ డాకటర్ తురగా సూర్యారావుకు మిలీనియం అవార్డు లభించింది. సూర్య చంద్ర హైదరాబాద్ సంస్థ సౌజన్యంతో ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రెసిడెంట్ మోహన్ చంద్ర ఆధ్వర్యంలో మిలీనియం హాఫ్ ది ఇయర్ 2023 అవార్డుల వేడుకలు జరిగాయి. జనవరి 26 రిపబ్లిక్ డే మహోత్సవంలో భాగంగా వివిధ రంగాలలో ప్రతిభావంతులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ మహోత్సవంలో కాకినాడకు చెందిన రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, కళాకారుడు, సోషల్ ఆక్టివిస్ట్ తురగా సూర్యారావుకు మిలీనియం హాఫ్ ది ఇయర్- 2023 అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వేణుగోపాలాచారి, విశ్రాంత న్యాయమూర్తి బి.మధుసూదన్, సినీ నటుడు విజయ్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, తాగునీటిపైనే దృష్టి

ముఖాముఖి

### జిల్లా గ్రామ పంచాయతీ అధికారి విక్టర్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలపైనే ప్రధానంగా దష్టిని సారించామని కాకినాడ జిల్లా పంచాయతీ అధికారి రోళ్లకంటి విక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించి కొన్ని కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాకినాడ జిల్లాలో 265 క్లస్టర్ల పరిధిలో 385 గ్రామ పంచాయితీలున్నాయన్నారు. 2020 జనవరి 26 నుంచి గ్రామ సచివాలయాల వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవు తున్నాయని పేర్కొన్నారు. ప్రజాశక్తి పలుకరించగా పలు అంశాలను ఆయన వెల్లడించారు.

**పారిశుధ్యంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

జిల్లాలోని అన్ని పంచాయతీల్లో తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, డ్రెయినేజీల సిల్టు తొలగింపు పనులను నిరంతరాయంగా కొనసాగించేందుకు ప్రభుత్వం 2020 జూన్ నుంచి 'మనం మన పరిశుభ్రత' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ప్రతి మండలం నుంచి రెండు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశాం. మొదటి విడతలో 40 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నాం. దీనిలో భాగంగా ప్రతి కుటుంబం నుంచి రోజుకు రూ.2 వసూలు చేసి ఒక యాక్టివ్ వాలంటీరు, ఒక ఊరి పెద్ద ఇరువురి జాయింట్ బ్యాంకు ఖాతాలు తెరిచి పారిశుధ్య నిర్వహణకు ఖర్చు చేస్తున్నాం. రెండో విడతతో కలిపి 197 పంచాయతీల్లో ప్రజల పూర్తి సహాయ, సహకారాలతో పారిశుధ్యం మెరుగుదలకు ప్రత్యేక కృషి చేస్తున్నాం. ఆయా గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ కోసం మొదటి, రెండో విడతలో ప్రజలు స్వచ్ఛందంగా రూ.55.02 లక్షలు సొమ్ము అందజేశారు. కరోనా సమయంలో ప్రధానంగా పారిశ్య నిర్వహణలో మెరుగుదల కనిపించింది.

**తాగు నీటి సరఫరా ఎలా ఉంది?**

గ్రామాల్లో తాగు నీటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా 'జల సంరక్షణ జన సంరక్షణ' అనే కార్యక్రమం 10రోజుల పాటు నిర్వహించాం. గ్రామాల్లో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పెద్దలు, వార్డు సభ్యుల సహకారంతో గ్రామ సభలు జరిపి జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాం. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తాగునీటి వనరులను సంరక్షించుకోవాలని పిలుపునిచ్చాం. క్షేత్రస్థాయిలో తాగు నీటి పైపులకు మరమ్మతులు, మంచినీటి పథకం ట్యాంకుల పరిశుభ్రత, తాగునీటి పరీక్షలు జరుపుతున్నాం. సచివాలయ సిబ్బంది ద్వారా ఇది నిరంతరంగా జరుగుతుంది.

**పన్నుల వసూళ్లు, బకాయిల కోసం ఏమంటారు?**

జిల్లాలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి. ఇంటి పన్నుల రూపేణా జిల్లాలో రూ.63.30 కోట్లు డిమాండ్ ఉండగా ఇప్పటి వరకు 21.98 కోట్లు (35 శాతం) వసూళైంది. అలాగే కుళాయి, చెట్లు, చేపల చెరువులు, గడ్డి పాటలు, లైసెన్సు ఫీజులు ఇలా నాన్ టాక్సులు రూపేణా రూ.8.36 కోట్లకు గానూ ఇప్పటి వరకు 4.01 కోట్లు (48 శాతం) వసూలైంది. మిగిలిన పన్నులను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

**వీధిలైట్ల నిర్వహణ అస్తవ్యస్తంపై చర్యలు ఏంటి?**

వీధి లైట్ల నిర్వహణ పట్ల కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఫిర్యాదులు కూడా చాలా ప్రాంతాల నుంచి వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వెలగడం, మరికొన్ని ప్రాంతాల్లో వెలగక పోవడం, చాలా చోట్ల వెలుగుతూనే ఉండడం వంటి సమస్యలు వస్తున్న నేపథ్యంలో ఎప్రిల్ 1నుంచి 'జగనన్న పల్లె వెలుగు' కార్యక్రమం అమలు కానుంది. దీనిలో భాగంగా స్థానిక పంచాయతీ, సచివాలయ సిబ్బందే నిర్వహణ బాధ్యతలు తీసుకుంటారు. విద్యుత్ విడి పరికరాలు ప్రభుత్వం సరఫరా చేస్తుంది. వీధిలైట్లు సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

**14, 15వ ఆర్థిక సంఘం నిధులను ఎలా ఖర్చు చేస్తున్నారు.?**

14వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి గడువుని ప్రభుత్వం మరో ఏడాది పాటు అనగా ఈ ఏడాది మార్చి 31 వరకు పెంచింది. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి పంచాయతీలకు ఉన్న విద్యుత్ బకాయిలను చెల్లించే విధంగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. మిగిలిన నిధులను గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక ప్రకారం తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంది.

# పరిశుభ్రతతోనే దేశ ప్రగతి

హెూఫ్ ఐలాండ్ లో స్వచ్ఛ పక్వాడోలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు

ప్రజాశక్తి - కాకినాడ

పరిశుభ్రతే దేశ ప్రగతికి సోపానమని ప్రతి ఒక్కరు స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ సాధు నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు. కస్టమ్స్ యాక్ట్ 60వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వచ్ఛ పక్వాడాలో భాగంగా కాకినాడ కస్టమ్స్ హౌస్ ఆధ్వర్యంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, పోర్ట్ డిపార్ట్మెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫారెస్ట్ అధికారులు, ఆల్‌ఈజ్ వెల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, షిప్పింగ్ ఏజెన్సీ ఏజెంట్లు సహకారంతో హెూప్ ఐలాండ్‌లో, పరిసర ప్రాంతా లలో ఆదివారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్లాస్టిక్, గాజు సీసాలను సేకరించి వ్యర్థాలను కాకినాడ నగరపాలక సంస్థ డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ కస్టమ్స్ యాక్ట్ 60 వసంతాలు పురస్కరించుకున్న సందర్భంఅ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ పక్వాడాలో భాగంగా పర్యాటకుల సౌకర్యార్థం కాకినాడ హెూప్ ఐలాండ్‌ను 170మందితో పరిశుభ్రం చేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని కస్టమ్స్ డిప్యూటీ కమిషనర్ కే.విజయ్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వి వెంకటరెడ్డిలు సూచించారు. కాకినాడ సిపోర్ట్ లిమిటెడ్ సీఈవో మురళీధర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ బీచ్ ను రెండు సంవత్సరాలకు దత్తతకు తీసుకుని ఆరుగురి సిబ్బందితో రోజు శుభ్రం చేయిస్తున్నామన్నారు. పోర్ట్ ఆఫీసర్ ధర్మశాస్త్ర మాట్లాడుతూ చెత్తను డ్రైవింగ్లో వేయడం ద్వారా నేరుగా సముద్రంలో కలిసి పర్యావరణానికి మధ్య సంపదకు నష్టం కలుగుతుందని పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ హాస్పటల్ ఎండీ డాక్టర్ రామకృష్ణ, బెల్ రైస్ అధినేత రాఘవ రెడ్డి, కెఎస్‌పిఎల్ కెప్టెన్ జాకబ్, జీఎం మురళీ కష్ణ, కేఎస్ పీఎల్ సిబ్బంది, ఎస్ పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, కస్టమ్స్ సూపరిం టెండెంట్లు సీ హెచ్ సతీష్ సింగ్, ఈ శ్రీనివాస్ చౌదరి, కే శివ కుమార్, సీహెచ్ ఈశ్వర్ రావు, కె.వెంకటేష్, పి.ఆనంద రావు, సుధాకర్, హేమంత్ మీనా, పూర్ణ చందర్ రావు, కె.కన్నారావు, ఎస్ సత్యనారాయణ, మనోజ్ సింగ్, వి.డి. విజయ్ కుమార్, సుధీర్ కుమార్, ఎస్.నరసింహారావు, మహంతి ప్రసాద్ ఇన్ స్పెక్టర్ లు రామరాజు, రామకష్ణ, బి.కష్ణ, జితేందర్, అవినాష్, ప్రదీప్ కుమార్ మినిస్టీరియల్ సిబ్బంది, కె.విజయకుమార్, హవల్దార్‌లు సెల్వరాజు, బి.శివ శంకర్, కాకినాడ వెటర్నరీ పాలి క్లినిక్ డాక్టర్ జి. రవిబాబు, ఆల్ ఈజ్ వెల్ సంస్థ ప్రతినిధి కిషోర్ కుమార్, సి.హెచ్. కమలాకర్ రావు, టీవీఎస్ఎన్ రెడ్డి, రాజేంద్ర రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎంఎల్ఎ చిన రాజప్ప

## టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఆదివారం పెద్దాపురం మండలం మరలావ, చదలాడ గ్రామాల్లో జరిగిన 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి పాలనలో ధరలు పెంచడం, పన్నులు పెంచడం తప్ప ఎక్కడా అభివద్ధి కనిపించడం లేదని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మరలావ సర్పంచ్ తోట రామ కృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాస రావు, ఎలిశెట్టి నాని, మాజీ ఎంపిపి గుడాల రమేష్, తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, నూనె రామా రావు, తుమ్మల నాని పాల్గొన్నారు.

# కష్టించి పని చేసే నాయకులకు గుర్తింపు

ప్రజాశక్తి-గోపాలపురం

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రావు

కష్టించి పనిచేసే నాయకులకు తప్పనిసరిగా మంచి గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోలో ఆయన మాట్లాడారు. ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ చైర్మన్‌గా తన పదవీ కాలం రెండేళ్లు పొడిగించడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గత ప్రభుత్వాల హయాంలో గుర్తింపు లేని అతిరాసులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో తమ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. మంత్రి వేణుగోపాల్, జిల్లా ఇన్‌ఛార్జి మిథున్ రెడ్డి, ఎంపి భరత్ రామ్, ఎంఎల్ఎ తలారి వెంకట్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మూసివేసిన పూల మార్కెట్

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ఇటీవల ధవళేశ్వరంలో హత్యకు గురైన అండిబోయిన రాజేష్ కుటుంబాన్ని ధవళేశ్వరం శెట్టిబలిజ సంఘీయులు కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిన్నింటి ఏకబాబు, దొమ్మేటి వెంకట సత్యనారాయణ, పెచ్చెట్టి శ్రీనివాసరావు, చప్పిడి ప్రసాద్, పట్నాల జువ్వాలు, కేతా సాయి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యాన 250 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-నిడదవోలు

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ అధ్యక్షులు మాచర్ల మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నందిన లీలావతి, సుబ్బారావు జ్ఞాపకార్థం నందిన చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నందిన రాధాకష్ణ సహకారంతో ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండేపాటి రవీంద్రబాబు, డాక్టర్ కవిత, డాక్టర్ కె.చెల్లారావు, డాక్టర్ కె.రోహిత్, డాక్టర్ కిషోర్ వైద్య సేవలదించారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ ఆధ్వర్యంలో డాక్టర్లు చేసిన సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు.

మూసివేసిన పూల మార్కెట్

## పూల మార్కెట్ మూసివేసి రావిపాటికి సంతాపం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక శ్రీ విజయదుర్గా నర్సరీ అధినేత రావిపాటి ఆదినారాయణ మతికి సంతాపంగా ఆదివారం పూలమార్కెట్ సెలవు ప్రకటించారు. కడియపులంక శ్రీ ఆంజనేయ రైతు పూలవర్తక సంఘం ఆధ్వర్యంలో కడియపులంక అంతరాష్ట్ర పూలమార్కెట్‌కు సెలవు ప్రకటించి, వారంతా రావిపాటి కుటుంబానికి సంతాపం తెలిపారు.

# సత్యదేవా నర్సరీలో శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి-కడియం

స్వాగతం పలుకుతున్న నర్సరీ ప్రతినిధులు

కడియపులంక శ్రీ సత్య దేవా నర్సరీని కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలకు చెందిన శాస్త్రవేత్తల బందం ఆదివారం సందర్శించింది. నర్సరీ యజమానులు పుల్లా చంటియ్య, ఆయన తనయులు పెద సత్యనారాయణ వారికి ఘనంగా స్వాగతం పలికారు. మొక్కల అధ్యయనం కోసం వచ్చినట్లు వారు తెలిపారు. నర్సరీని సందర్శించిన వారిలో ఐసిఎఆర్ డైరెక్టర్ డాక్టర్ జె.దినకర్ అడిగా, ప్రిన్సిపల్ సైంటిస్ట్ టి.రవి ప్రసాద్, ప్రొఫెసర్ బిసి.లింకన్, సైంటిస్ట్ డాక్టర్ మోహన్, భువనేశ్వర్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ సిఆర్.సేతుపతి తదితరులు ఉన్నారు.

# జగన్ ప్రభుత్వానికి త్వరలో గుణపాఠం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, తాళ్లపూడి

మాయ మాటలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్‌కు ప్రజలు త్వరలో గుణపాఠం చెబుతారని పలువురు టిడిపి నాయకులు స్పష్టం చేశారు. నగరంలోని 22వ డివిజన్‌లో మాటూరి రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్, మాజా ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పాల్గొన్నారు. తాళ్లపూడి మండలం పైడిమెట్టలో నిర్వహించిన కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, దుర్గాప్రసాద్, కె.కోట్నిస్, పోసియ్య రాజు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**దస్తావేజులు పడిపోయినవి**

చిలువూరి సుబ్బలక్ష్మి, భర్త: లచ్చిరాజు పేరున సీతానగరం మండలం చినకొండేపూడిలో ఉన్న పోలాని సంబంధించి సర్వే నెంబర్: 792/1లో 2 ఎకరాల 40 సెంట్లకు సంబంధించిన దస్తావేజులు సీతానగరం నుండి రాజమండ్రి మార్గ మధ్యంలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది చిరునామాలో సంప్రదించాలని కోరుతున్నారు.

**చిలువూరి సుబ్బలక్ష్మి**
భర్త: లచ్చిరాజు, డోర్ నెంబర్: 5-45,
సూర్య చంద్ర స్కూల్ ప్రక్కన, చినకొండేపూడి,
సీతానగరం మండలం, తూ॥గో॥జిల్లా.
పిన్ కోడ్: 533287

## నేరాలు ఘోరాలు

### అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం ఈ గోకవరంలో వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు మతుడు తురుం గంగరాజు (34) సోదరుడు లోవరాజు ఆదివారం పత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన సోదరుడు గంగరాజు రాజవొమ్మంగి చెందిన రేవతి అనే యువతిని ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, వీరికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారన్నారు. గంగరాజు భార్య రేవతి గత కొంతకాలం క్రితం లంపకలోవ రహదారిలో గల రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేస్తోందని, ఈ క్రమంలో రోజు ఆటోలో వెళ్లి వస్తు ఆటో డ్రైవర్ తో చనువుగా ఉండడం గమనించిన తన సోదరుడు గంగరాజు ఆమెను పని మానిపించేశాడన్నారు. ఈ విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ విషయమై శనివారం ఉదయం నుండి రోజంతా గొడవ పడ్డారన్నారు. శనివారం రాత్రి గంగరాజు ఒక గదిలోను. రేవతి పిల్లలు మరో గదిలోని నిద్రపోయారన్నారు. అయితే రెండున్నర సమయంలో గంగరాజు చీరతో ఇంటిపై కప్పుకు ఉరివేసుకుని చనిపోయాడని, తాను చీర విప్పి మంచంపై పడుకోపెట్టానని రేవతి చెప్పడం అనుమానాస్పదంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు ప్రత్తిపాడు ఎస్ఐ కె సుధాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలాన్ని చేరుకుని విఆర్ఒ చందక దుర్గాప్రసాద్ సమక్షంలో పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం గౌతమి గోదావరి వంతెనపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తణుకు మండలం తేతలి ప్రాంతానికి చెందిన ధనకొండ మోహన వంశీకృష్ణ, సాయికృష్ణరాజు ఆదివారం ఆలమూరు వైపు నుంచి బైకుపై రావులపాలెం వైపు వస్తున్నారు. జొన్నాడ బ్రిడ్జిపై ఎదురుగా వెళ్తున్న లారీని బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ధనకొండ మోహన వంశీకష్ణ(20) అక్కడికక్కడే మృతి చెందాడు. సాయికృష్ణరాజు గాయపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.

### లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జాతీయ రహదారిపై వాదాలగుంట గ్రామం పరిధిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. బైకుపై వెళ్తున్న అయినపర్తి చిట్టిబాబు (45)ను వెనకనుంచి లారీ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో సంఘటనా స్థలంలోని చిట్టిబాబు మృతి చెందాడు. మతుడు త్యాజంపూడి గ్రామానికి చెందినట్లుగా పోలీసులు భావిస్తున్నారు.

## కానూరులో యువ సమ్మేళనం

ప్రజాశక్తి-పెరవలి

స్వామి వివేకానంద జయంతి వేడుక సందర్భంగా కానూరులో ఆదివారం సేవా సమితి ఆధ్వర్యంలో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. సేవా సమితి కార్యదర్శి సివి.ప్రసాద్ రాజు మాట్లాడుతూ యువత, చిన్నారుల మనోవికాసమే లక్ష్యంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమిరపు నటరాజన్, గంగవరం శ్రీదేవి, రఘువీరానంద్ మహరాజ్ పాల్గొన్నారు.

**వేలం ప్రకటన**

**In the Court of the III Additional Junior Civil Judge at Kakinada**
**E.P. 2/2022 in O.S. 411/2019**

*Between:*
Karri Bayyamma ...DHR
AND
1. Voleti Eswari
2. Voleti Malleswara Rao ...JDR's

పై నెంబర్ అమలు గ్రంధములో JDR's వద్ద నుండి DHR కు రావలసిన డిక్రీ బాకీకి గాను JDR's తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి **ది. 07-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లు** లగాయితు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. సదరు JDR's తాలూకు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఎవరైనను పాడదలచినవారు వచ్చి పాడుకోవలెను. వివరములు కొరకు పై కోర్టు నజారత్ ఆఫీస్ యందు గాని, DHR అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలియపర్చబడును.

**SCHEDULE**

East Godavari District, Kakinada Sub-Registry, Kakinada Rural Mandal, Turangi Village, Zirayithi Wet land, Ward No. 14, House No. 14-6, Survey No. 161/1, New Survey No. 217/1 to an extent of 227.88 sq.yards within the following boundaries and measurements.
**EAST:** 73.3 ft - the remaining land in the same Survey number. **WEST:** 73.3 ft - 3rd parties property. **NORTH:** 28.0 ft - Road. **SOUTH:** 28.0 ft - 3rd parties property.
*With all easementary rights.*
*DHR Value: Rs. 6,00,000/-*
*Ameen Value: Rs. 40,00,000/-*
*JDR Value: Not claimed*

**G.DIVYA SREE VIDYA**
**D/o. G.PAIDA RAO**
Advocates, #51-4-28,
Saakhavari St., Opp. Ramalayam
Jagannaickpur, Kakinada-2
Cell: 9246699297